# ఆకాశంలో రైలుబండి

ఘట్టి కృష్ణమూర్తి

★

అంటే మీ కందరికీ ఆశ్చర్యంగానే వుంటుంది.

కాని, ఎప్పుడైనా పరీక్షగా చూశారా ?

కొంతమంది కవులు చెబుతూంటారు చూడండి "ఆకసంలో మలయమారుతం పరుగులు తీస్తున్నదనీ, ఎవడో వచ్చి తనతో మాట్లాడుతున్నాడనీ. మరి ఇవన్నీ ఏమిటంటారు ? మనస్సుకి ఏమీ తోచక ఏవేవో ఏవేవో కల్పించుకుని తమలో తామే సమాధానం చెప్పుకుంటూండడానికి ఇటువంటి భావనలూ, కల్పనలూ ఉపయోగించుకుంటూంటారు. నిజంగా అలా చెప్పుకుంటే వాళ్ళకెంత హాయిగా వుంటుందో ?

ఇంతమంది ఇన్ని విధాలుగా ఆకసంలో పరుగులు తీస్తుంటే, ఇన్ని గమ్మత్తులు జరుగుతుంటే మన రైలుబండిమాత్రం ఎందుకు పరుగెత్తదూ ? దానికి అడ్డేముంది ? పర్వతాలు తొలవాలా ? నదుల మీద బ్రిడ్జీలు కట్టాలా ? దారులు వెయ్యాలా ? పట్టాలు బిగించాలా ? ఏమీ చెయ్యనక్కరలేదు. అవన్నీ వాటంతట అవే ఏర్పడిపోతూంటాయ్. అదేం చిత్రమో ? తయారుచేసేదీ తయారయేదీ అన్నీ వొకదాంట్లోనే ఇమిడివుంటాయ్.

అది మరేమీ కాదులెండి. నిత్యమూ మనం చూస్తూండేదే. ఎప్పుడూ అనేకవిధాలైన రూపాలలో తిరుగుతూండడమే దానికి పని. అది చేసే పని వేరు. కనపడే రూపం వేరు.

చూడండి కాళిదాసంతవాడు ఏమన్నాడో. "ధూమజ్యోతిస్సలిలమరుతాం సన్నిపాతఃక్వ మేఘః" అని, తెలిసిందా. ఇవన్నీ ఒక్కపట్టున కలిస్తేగాని, ఆ మేఘం తయారుకాదు. అంతే కాదు. ఇవన్నీ కలిస్తే దానికి ఒకవిధమైన చైతన్య శక్తి కూడా పుడుతుంది. అప్పుడు అందరితోనూ రకరకాలైన భావాలతో మాట్లాడుతూనే వుంటుంది.

మనం దైన్యంగా అసహాయంగా వున్నప్పుడు చూసి పాపం జాలికలిగి చెవులకింపుగా ధ్వని చేస్తుంది. దానితో చచ్చినప్రాణం లేచివచ్చినట్లౌతుంది ఆప్యాయంగా ఆటువైపుకి చూస్తాం ఎవరో మనల్ని ఆదరంగా పిలిచినట్లు, మాట్లాడుతున్నట్లు హృదయాల్లో ఒక విధమైన పరివర్తన కలుగుతుంది అంతవరకూ వున్నవి కొన్ని నశించుతై కాని కొన్ని నూతనభావాలు పుట్టుకువస్తాయ్ ఒకళ్ళకేమిటి ? ఇద్దరికేమిటి ? ఇది ప్రాణికోటికంతకీ సహజంగా కలిగేది

ఒకప్రక్కన హాయిగా చల్లనిగాలి వీస్తూంటుంది. మరొకప్రక్క చెవులకింపుగా మృదంగంలాటి ధ్వని. ఇంకేం ఏదో తెలియకనో తెలిసో మాట్లాడుతాం. ఆలకించినవాళ్ళు ఆలకిస్తారు. ఆలకిస్తే ఆదొక మహాకావ్యమౌతుంది

దాని చైతన్యశక్తిని ఏమన్నా శంకించారా, నిజంగా దాని గాంభీర్యాన్నీ చతురతనూ ఖూనీ చేసినట్లే కాదు ? అంతమాత్రం విచారించకుండా అనెయ్యడమే ? మీతో మాట్లాడలేదంటారా ! పొరపాటు మీ ఒక్కరేనా ఏమిటి? దేశంలో ఎంతోమంది దానితో మాట్లాడుతున్నారు ? పాపం పరోపకారబుద్ధితో ఎంతమందికి సహాయం చేస్తోందో ? దానియెడల తప్పక కృతజ్ఞత చూపాలి ఆలోచించకుండా దాన్నేమన్నా అన్నారా అంతేనా ?

పాపం అది రైళ్ళలాగా ఎక్కడెక్కడి మాటలూ మూటకట్టుకుని మోసుకుపోతుంటే దానికి జీవం లేదంటారా ? అది తలమించిన సాహసం సుమాండీ !

ఒక్కసారి మీ మాట గాలిలోనైనా వినపడితే చాలు దానికెక్కడికైనా ఏ మూలకైనా చేరుతుంది. దానికి రిజిష్టర్లూ స్టాంపులూ అక్కరలేదు.

అది అబద్ధమాడి మనమాటలు చెప్పదేమో. అని సంశయిస్తున్నారా ? దానివంశం చూడండి ఎంత పెద్దదో ! ఎంత అగ్రప్రసిద్ధమైనదో. మీరు సాహసించి అడగాలేగాని, ఒక్కనాటికీ కాదనదు.

---

ఆకాశవాణి *

మనం పంపిన సందేశాన్ని తీసుకువెళుతుంది. ఎంతో అనునయంగా మాట్లాడుతుంది.

అలా అబద్ధమే ఆడి తన నిజాయితీని భగ్నం చేసుకుంటే ఇంక దానివంక ఎవరు చూస్తారూ? సందేశాలు పంపటానికి ఎవరు కనిపెట్టుకుని కూచుంటారు? మరో విశేషం ఏమిటంటే రోజూ రాత్రి పన్నెండున్నర గంటలకి ఇది పట్టణం బయలుదేరదు, ఇవ్వాళ కాకపోతే రేపు మన సందేశం పంపుదామని వూరుకోవటానికి. యిలాంటి యాత్ర సంవత్సరానికొకసారే సాగుతూంటుంది.

రైలుబండిలో మనం ప్రయాణం చేస్తుంటే ఎంతమంది కనపడతారు? వారినందరినీ తగిన మర్యాదతో పలకరించడం అదీ ఎంత వుంటాలంటారు?

అదికూడా మధ్యమధ్య మజిలీలలో ఆగుతూంటుంది. ఏమన్నా కావలిస్తే కొనుక్కుంటూ వుంటుంది ఆకలైనప్పుడు తింటూంటుంది. పాత స్నేహితుల్ని కలుసుకుని కుశలప్రశ్నలుకూడా అడుగుతూంటుంది. అది మోసుకుపోయే అమూల్యసందేశాల్ని వినడానికి ఎంతోమంది స్త్రీలూ, పురుషులూకూడా ఎదురుచూస్తూంటారు. ముఖ్యంగా స్త్రీలు తలలు పైకెత్తి ఆశగా తనవైపు చూపులు నిగిడ్చి చూస్తూంటే నిజంగా దానికెంత గౌరవమిచ్చినట్లు?

తనకోసం నిరీక్షించే ఆ సందేశకాముకులను చూస్తే దానికెంతో ప్రేమ. గబగబా పెద్దపెద్ద కేకలువేసి భయపెట్టాలని చూడదు. మెల్లిగా వారిదగ్గర ఆగి చెవులకింపైన మంద్రస్వరంతో మాట్లాడుతుంది. వారినందరినీ తనవైపుకి ఆకర్షించుకొంటుంది.

బయలుదేరేముందు "బస్" మని కొంత నీరు ఆవిరితోకూడా కక్కేస్తుంది. గుప్ గుప్‌న పొగలు వదులుకుంటూ బయలుదేరుతుంది. ఇక వేగం అందుకుంటుంది.

ఇంకా ఇంకా ముందుకు సాగిపోయినకొలదీ, తను నడిచే ప్రపంచం పెరుగుతుంది. తనమీద నున్న భారం గురుతరమౌతుంది. వివిధదేశాలూ, కనపడతై. వివిధ సాంప్రదాయాలు గల ప్రజలు ప్రత్యక్షమవుతారు దేశదేశాలూ తిరుగుతుంది. రాష్ట్రాలూ, పట్టణాలూ, జనపదాలూ, దాటిపోతుంది.

సరే. ఇంతపనీ జరుగుతుందనుకుందాం.

విచారిస్తే అసలు మొదటికే మోసంవస్తుందని శంకిస్తున్నారా? నిజంగా ఇది రైలుబండి ఎందుకౌతుందో విచారించండి. రైలుబండీ మాట్లాడదు మరి? ఏ అర్ధరాత్రి నాసరే స్టేషన్‌లోకి వొచ్చి కూతవెయ్యగానే, కళ్లు కూరుకొచ్చి దుప్పటి కప్పుకుంటూ నిద్రపోయేవాళ్లంతా వెన్నుచరిచి లేపినట్లు ఉలిక్కిపడి ప్రయాణాలకి సిద్ధమవుతారు కాదు? అదొక భాష కాదని మీరు అనకూడదు. అదొక భాష అని ముందుగానే చెప్పుకున్నాం కదా?

మీ కెప్పుడూ ఉత్తరాలు మోసుకువచ్చే రైలుబండి అచేతనం. మరో విషయం దానికి తెలియదు. ఎవరన్నా నడిపితే నడుస్తుంది. లేకుంటే ఏ మూలనో, కదలకుండా మెదలకుండా పడి వుంటుంది.

ఇది అలాకాదు దానంతట అది నడుస్తుంది. జీవచైతన్యమనేది ఇందులో ఘనతరంగా భాసించే ఒకవిధమైన విశిష్టత అని ముందుగా చెప్పుకున్నాంకాదూ?

ప్రకృతిసిద్ధంగా దానిలో ఏర్పడిన ఆశక్తి నవవిలసితమై ఒక వింత శోభనిస్తుంది...

అదుగో ఆ గగనపథంలో రైలుబండి బయలుదేరింది. ఉన్నతపథాన నడిచిపోతోంది మీ సందేశాన్ని ఉన్నత దేశాలకి అందిస్తుంది. తప్పక చెబుతారుకాదు?

---

# సత్రకాయలమై....

పదిహేనురోజుల క్రితం నాగపురంలో విశాలమహారాష్ట్ర నిర్మాణాన్ని గురించి నూటయాభైమంది మహారాష్ట్ర నాయకులు సమావేశమయ్యారు. ముందుచేయవలసిన కర్తవ్యాన్ని గురించి ఆలోచించారు. మధ్యభాగాలు, బొంబాయి రాజధానులకు చెందిన మహారాష్ట్ర శాసనసభ్యులు పలువురు హాజరయ్యారు.

శంకరరావుదేవుఅధ్యక్షుడు రాశిల రాజ్యాంగ పరిషత్తు సమావేశంలో మహారాష్ట్ర నిర్మాణాన్ని గురించి ప్రస్తావన తెచ్చితీరాలని ఆ సమావేశంలో నిశ్చయింప బడింది

ఆంధ్రులు స్వప్రయోజకత్వంచేత రాష్ట్రాన్ని తెచ్చుకోలేరు అన్నది రూఢియైంది కాబట్టి మహారాష్ట్రులకు వారి ఈ ప్రయత్నంలో వత్తాసిగా వుండి విజా తమ రాష్ట్రాన్ని సంపాదించుకోవడం లాభికుగా వుంటుంది.